# మట్కా నియంత్రనే లక్ష్యం

**నంద్యాల సీసీఎస్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసుల ఉమ్మడి తనిఖీలు**

**ఆరు మంది అరెస్ట్, రూ.2,00,000 నగదు స్వాధీనం**

**జిల్లాలో మట్కా నియంత్రణే లక్ష్యంగా ప్రతిరోజు విస్తృత తనిఖీలు**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, నవంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా మట్కా, జూదం మొదలగునవి నియంత్రించుటకు విశ్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నంద్యాల 3 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలో నంద్యాల సీసీఎస్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసుల ఉమ్మడి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో క్రింద కనపరచిన ముద్దాయిలు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయుచుండగా రాబడిన సమాచారం మేరకు సదరు పోలీసు అదికారులైన సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి, వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం, ఏసుదాసు, రమణరాజు, కానిస్టేబుల్ మాలిక్, మద్దిలేటి ,వెంకటేశ్వర్లు ,శివన్న ,గాంధీ ,వేణు ల సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2,00,000/- రూపాయలను తదుపరిచర్య నిమిత్తం స్వాదినం చేసుకోవడమైనది.



**ముద్దాయిలు**

పశువుల శ్రీనివాసులు, బైర్మల్ స్ట్రీట్, నంద్యాల టౌన్ 30,000 రూపాయలు. నందిపాటి చిన్న రామయ్య, చింతరుగు నంద్యాల టౌన్ 20,000 రూపాయలు. కోట శ్రీనివాసరెడ్డి, గాజులపల్లె గ్రామం, మహానంది మండలం 10,000 రూపాయలు. దూదేకుల అన్వర్ భాష, తిమ్మాపురం గ్రామం, మహానంది మండలం 40,000 రూపాయలు. పిచిక హనుమంతు, హరిజన పేట, నంద్యాల టౌన్ 20,000 రూపాయలు. దూదేకుల రహిమాన్, గణేష్ నగర్, కర్నూల్ టౌన్ 80,000 రూపాయలు. మొత్తం 2,00,000/- రూపాయలు నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ఇలాంటి కార్యక్రమాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## ప్రత్యేక ఓటర్ నమోదుకు 26 దరఖాస్తులు - తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్




**బండి ఆత్మకూరు,నవంబర్ 24,( రిపబ్లిక్ న్యూస్):-** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని 45 పోలింగ్ స్టేషన్లలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆయా బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వినతులు స్వీకరించారు. ఈ క్రమంలో తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్,డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్ లు మండలంలోని కాకనూరు,పార్నపల్లి గ్రామాల్లో ఉన్న 171, 172 ,173 ,174 పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ నమోదుకు 26 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఇందులో ఫామ్ 6 కు 16 దరఖాస్తులు, ఫామ్ 7కు 4 దరఖాస్తులు, 6 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ చెప్పారు. వారి వెంట వీఆర్వోలు అబ్దుల్ కలాం,ఆదిశేషయ్య,మహిళా పోలీస్ శ్వేత,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం రెండవ కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల నవంబర్ 24 ( రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల బైటి పేట నందుగల శ్రీ గంగాభవాని ఆలయ ఆవరణంలో కుందూ నది ఒడ్డున రజక ద్వితీయ కార్తీక మాస వన భోజన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులచే కార్తీక మాస పూజలు నిర్వహించడం జరిగిందని . ఈ కార్తిక వన భోజనం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మార్కెట్ సభ్యులు తులసి రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది

ఈ కార్యక్రమానికి శ్రీ గంగా భవాని దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షులు జిల్లాల శ్రీరాములు అధ్యక్షత వహించడం జరిగింది

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈరోజు నంద్యాలలో రజక సంఘం నాయకులు కార్తిక వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని రజకులకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రజక సంఘం నాయకులు ప్రతి సంవత్సరం ఇలాగే కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు

ఈ సందర్భంగా జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ గంగా భవాని ఆలయం నందు కళ్యాణమండపం నిర్మాణమునకు , రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి ఫరూక్ గారు కృషి చేయాలని విన్నవించుకున్నారు . అలాగే ఆత్మకూరు బస్టాండు చిన్న చెరువు గుడి దగ్గర ధోబిఘాట్ , రాణి మహరాణి కుందునది ఒడ్డున రజకులు బట్టలు అరవేయడానికి అక్కడ స్థలము ఇసుక తోవ్వకుండా రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బందిలను పంపించి రజకులకు ఇచ్చిన స్థలమును కాపాడిన వ్యక్తి మంత్రి ఫరూక్ అని కొనియాడారు. మూలసగరం , బొమ్మల సత్రం , ప్రథమనంది ద్వారా చాము కాలువ దగ్గర ప్రభుత్వ భూముల్లో ధోబిఘాట్ నిర్మించి బోరు వేయించాలని రజక సంఘం తరపున జిల్లెల్ల శ్రీరాములు మంత్రి ఫరూక్ కు విన్నవించుకున్నారని తెలియజేశారు . అనంతరం లక్కీ డ్రా లో విజేతలుగా గెలుపొందిన వారికి చీరలు బహుమతులుగా ఇవ్వడం జరిగింది . అలాగే ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది



ఈ కార్యక్రమంలో పల్లె వెంకటసుబ్బయ్య , అడ్వకేట్ రాజేశ్వర్ రెడ్డి , దాసగిరి నాగరాజు , యర్రగుంట్ల హరికృష్ణ , నందివర్గం పుల్లయ్య , కంబగిరి రాముడు , పోలూరు వెంకటేశ్వర్లు , హరివరం మధు , చెరువు పల్లె శివయ్య , భీమునిపాటి శ్రీనివాసులు , నల్లగట్ల నాగరాజు , లింగం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

## కార్తీక వనభోజనాల ద్వారా సత్సంబంధాలు ఏర్పడతాయి



**మహానంది, నవంబర్24, రిపబ్లిక్ న్యూస్:** కార్తిక వనభోజనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం ద్వారా సత్సంబంధాలు ఏర్పడతాయని శ్రీ మహానందీశ్వర వడ్డే, వడియ రాజుల అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు పల్లపు నారాయణ తెలిపారు. మహానందిలోని అన్నదాన సత్రం వద్ద ఆదివారం, కార్తీకమాసం వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రకాశం, గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన వారితో పాటు తెలంగాణ జిల్లాల వారు హాజరయ్యారు. కళ్యాణ మండపం నిర్మాణం కోసం నంద్యాల పట్టణానికి చెందిన రామాంజనేయులు రూ. ఐదు లక్షలు, వసతి గదుల నిర్మాణం కోసం కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముని మారెప్ప రూ. లక్ష, మరొక వ్యక్తి రూ. లక్ష అందించారని వారు తెలిపారు. వనభోజన కార్యక్రమాలకు హాజరైన ఆడపడుచులకు చీరసారే సమర్పించి సన్మానించారు.



## ఫీజుల కోసం విద్యార్థులను ఒత్తిడిచేస్తే చర్యలు తప్పవు.

**ప్రైవేటు కళాశాలలకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక.**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**



**కర్నూలు, నవంబరు, 24, రిపబ్లిక్ న్యూస్ :**

ఫీజులు చెల్లించలేదనే కారణంతో డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు హాజరుకాకుండా అడ్డు కోవడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత ప్రైవేటు కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకువచ్చే చర్యలు చేపడితే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు..ఫీజు రీఇంబర్స్మెంట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కళాశాలల బ్యాంకు ఖాతాలకే జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు.. విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే ఎలాంటి చర్యలు కూడా చేపట్టకూడదని కలెక్టర్ కళాశాలల యాజమాన్యాలకు స్పష్టంచేశారు.



## ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా ఎంపికైన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

**కర్నూలు, నవంబర్ 24, రిపబ్లిక్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిక అయ్యారు. ఆదివారం విజయవాడ లో నిర్వహించిన స్పెషల్ జనరల్ బాడీ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏర్పాటుకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహించి సభ్యులను ఎన్నుకున్నారు..ఈ సంద´ర్భంగా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపికై నట్లు ప్రకటించారు.



## బి.సి బాలికల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి శాఖల మంత్రి సవిత.



**ఎమ్మిగనూరు, నవంబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::**

ఎమ్మిగనూరు పట్టణంలోని బాలికల బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవిత తనిఖీ చేశారు ముందుగా వసతి గృహంలోని గదులను, వంట గది, మరియు టాయిలెట్స్ ను తనిఖీ చేశారు. సందర్భంగా మంత్రివర్యులు.. వంటగదిలోని విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన ఆహారాన్ని రుచి చూశారు. నాణ్యత చాలా బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ...వారి యెక్క సమస్యలు అడిగి తెలుసుకునగా వారు ప్రస్తుతం సదరు వసతి గృహంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నందువలన గదులు సరిపోవటం లేదు, ప్రభుత్వ శాశ్వత గృహం కావాలని మంత్రికి విన్నవించుకున్నారు. మంత్రిగారు స్పందిస్తూ.. బిసి సంక్షేమ వసతి గృహాల కొరకు ఎంపీ నిధుల ద్వారా కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న వసతి గృహాల్లో మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా శాశ్వత భవనాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి. వి జయ నాగేశ్వర రెడ్డి, కర్నూలు జిల్లా బి. సి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప. తదితరులు పాల్గొన్నారు.

## భాజపా సభ్యత్వ నమోదుకు విశేష స్పందన - బిజెపి నేత విశ్వరూప ఆచారి

**బండి ఆత్మకూరు,నవంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం, పెద్దదేవులాపురం గ్రామంలో జరిగిన బిజెపి మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఆదివారం ఏకశిల అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ ఎన్నికల పరిశీలకులు విశ్వరూప ఆచారి,మౌళి భాష, మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండలంలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తయిందన్నారు. క్రియాశీలక సభ్యత్వాలు కూడా బాగా పెరిగాయన్నారు. త్వరలో బూత్ కమిటీలు,శక్తి కేంద్ర ఇన్చార్జ్లు,గ్రామ అధ్యక్షుల నియామకం జరగాలని, మండల ఇన్చార్జ్ లు చింతా నాగేశ్వరరావు,ధనుంజయ రెడ్డిలకు సూచించడం జరిగింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, సుపరిపాలన పాలన అందిస్తుందని, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి ప్రమాద బీమా, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పి.ప్రభాకర రెడ్డి, బెస్త నాగరాజు, ఎం. శ్రీనివాస రెడ్డి , బి. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com